NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త





# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా సావిత్రి నియామకం





పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 24.

విజయవాడలో బీసీ భవనములో సావిత్రి చార్జి తీసుకోవడం జరిగింది. అన్నారు. కూటమి ప్రభుత్వము నాకు ఇచ్చినా అవకాశాన్ని అంకితభావంతో పేద రజక కులస్తులకు మేలు జరిగేలా చూస్తానుఅన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో ఉన్న రజకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రజక సంఘం ఆంధ్రప్రదేశ్, %ఆ% తెలంగాణ రాష్ట్రాల నాయకులు దేవలూటి. శంకర్,ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవలూటి. శంకర్,శ్రీకాంత్, రాజు, శ్రీనివాసులు, శ్వేత, పద్మజ, శివశంకర్, పి. బుజ్జయ్య, నరేంద్రబాబు, రజిని, సుమిత్రా దేవి, రాము, తోటి. శ్రీనివాసరావు, రాచకొండ. కోటేశ్వరరావు, కేతిగుంట్ల. సుబ్బరాయుడు, గోపి, రజిత, భాస్కర్ రాజు, పోనీ బాబు లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమితులైన సావిత్రి కి అభివందనాలు( కృతజ్ఞతలు) తెలిపారు.

# ఐపీఎల్ మెగా వేలంలో మనీష్ రెడ్డి సెలెక్ట్



పెద్ద దోర్నాల నీలగిరి వార్త, నవంబర్ 24.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, చిన్న దోర్నాల గ్రామానికి చెందిన మనీష్ రెడ్డి, ఐపీఎల్ మెగా వేలంలో సెలెక్ట్ అయినందుకు పెద్దదోర్నాల మండల ప్రజలు, చిన్న దోర్నాల గ్రామస్తులు, దోర్నాల క్రికెట్ ప్రియులు, అభివం దనాలు తెలిపారు. చిన్న దోర్నాల గ్రామానికి చెందిన మనీష్ రెడ్డి రూ 30 లక్షల రూపాయ లతో బెస్ట్ ప్రైస్‌తో రిజిస్టర్ చేసు కున్నారు. మనీష్ రెడ్డి ఇప్పటి కె ఆంధ్ర టీమ్ కు రంజి మ్యాచ్ ఆడుతున్నారు. మంచిగా క్రికెట్ ఆడి, ఇం డియాకు మంచి పేరు తీసుకురావాలని, పెద్ద దోర్నాలమండలానికి, చిన్నదోనాల గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, ఎస్ ఆర్ హెచ్, ఆర్ ఎల్ బి, కేకేఆర్ తరుపున ఆడాలంటూ మనీష్ రెడ్డికి, ఆల్ ది బెస్ట్ అని దోర్నాల క్రికెట్ ప్రియులు తెలిపారు.

# నేడే కోటి దీపోత్సవం

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 24.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, దోర్నాల్లోని శ్రీశైలం రోడ్లు ప్రక్కన వెలసిన షిరిడి సాయిబాబా మందిరము నందు కార్తీక చివరి సోమవారము అయినందున,సాయంత్రం 7 గంటలకు కోటి దీపోత్సవ కార్యక్రమం జరుగును, స్వామి వారి తీర్థ ప్రసాదములు, అల్పాహారము ప్రతి ఒక్క భక్తు లు తీసుకోవాలని అన్నా. ఆదీశ్వర ప్రసాద్ ఆదివారం తెలిపారు.

# రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కలిసిన టిడిపి నాయకులు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 24.

రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి . నిమ్మల. రామానాయుడు ను పెద్ద దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నిమ్మల.రామానాయుడు ఇంటిలో మర్యాదపూర్వకముగా కలిసి శాలువతో, బుక్కేతో సత్కరించారు. ఇటీవల ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలను మంత్రి నిమ్మల. రామానాయుడు కు వివరించారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధి ఎరిక్షన్ బాబు తోనే సాధ్యమన్నారు. కొందరు కావాలనే ఆయనపై అసత్య ఆరోపణ చేస్తున్నారని, ఈ విషయాలను గమనించాలని, మంత్రి నిమ్మల. రామానాయుడు కు వివరించారు. ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏర్వ. మల్లికార్జున్ రెడ్డి, షేక్. మంజూర్, తాటి రెడ్డి, రాజేంద్ర, శేఖర్, రంగయ్య, టిడిపి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# డిండి మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న దేవరకొండ ఎమ్మెల్యే**

**ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే**

**వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ**

దేవరకొండ నీలగిరి వార్త



డిండి మండల కేంద్రంలో బస్టాండ్ వెనుక ఉన్న రఘురామ జనరల్ క్లినిక్ వద్ద సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు తూము రత్నమ్మ కీర్తిశేషులు జనార్ధన్ రెడ్డి తూము వసుమతి ఆర్థిక సాయంతో మందులు అందజేస్తూ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ యశోద మలక్పేట వారి ఆధ్వర్యంలో గుండె కంటి మోకాళ్ల నొప్పులు శ్రీ వైద్య నిపుణులు షుగర్ బిపి తదితర వ్యాధుల కు సంబంధించిన వైద్యులచే ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. డిండి మండల పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేస్తారని కంటి శస్త్ర చికిత్స కు గుర్తించి ఉచితంగా శస్త్ర చికిత చేయడానికి క్యాంపులో గుర్తిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి క్యాంపు చైర్మన్ గా తిప్పర్తి రుక్మారెడ్డి, రాము చౌహాన్ సీనియర్ ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్, దేవరకొండ గార్లు వ్యవహరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# హైదరాబాద్ వాసులకు డేంజర్ బెల్స్

**భాగ్యనగరంలో వాతావరణంలో భారీగా మార్పులు**

**ఢిల్లీకి సరి సమానంగా గాలి కాలుష్యం నమోదు**

బ్యూరో ఛీఫ్ నీలగిరి వార్త





దక్షిణ భారతంలో జన జీవనానికి అత్యంత అనుకూలమైన మహానగరం ఏదైనా ఉందంటే అది హైదరాబాదే. ఈ విషయం అందరికి తెలిసిందే. దీంతో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచే కాదు.విదేశీయులు సైతం ఈ నగరాన్ని ఆవాసంగా చేసుకు న్నారు. అలాంటి హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం డేంజర్ బెల్స్ మోగే పరిస్థితి ఏర్పడింది. ఈ మహానగరంలో వాతా వరణంలో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి.

ఆ క్రమంలో హైదరాబాద్ నగరంలో ఆదివారం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఒక్కసారిగా పడి పోయింది. దీంతో కూకట్ పల్లి, మూసాపేట్, బాలానగర్, నాంపల్లి, మెహదీపట్నం తదితర ప్రాంతాల్లో గాలి కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. ఈ ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇన్‌డెక్స్ 300 దాటి పోయింది. దీంతో దేశ రాజధాని ఢిల్లీకి సరి సమానంగా గాలి కాలుష్యం నమోదవుతుంది. దీంతో పర్యావరణ వేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి చేజారక ముందే చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వానికి సూచిస్తున్నారు. మరోవైపు నగరంలోని చిన్నారులు, వయో వృద్ధులతోపాటు శ్వాస కోశ వ్యాధుల సమస్యలతో సతమతమవుతున్న వారికి ఈ నగర వాతావరణం తీవ్ర ఇబ్బందికరంగా మారిందని పర్యావరణ వేత్తలు ఆవేదన చెందుతున్నారు.హైదరాబాద్ మహానగరానికి గతంలో నగర శివారుల్లో పారిశ్రామిక ప్రాంతాలు ఉండేవి. కానీ నేడు అవి నగరం మధ్యలోకి వచ్చేశాయి. అంటే నగరం లో అవి అంతర్భాగం అయ్యాయి. అలాగే మహానగరం రోజు రోజుకు విస్తరిస్తుంది. ఇక నగరంలో ప్రధాన రహదారులు మాత్రమే కాదు.చిన్న చిన్న దారుల్లో సైతం భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. దీంతో వాయి కాలుష్యం భారీగా పెరిగిపో తుంది. ఇది ఒక్కటే కాదు. హైదరాబాద్ మహానగరంలో వివిధ రకాల కాలుష్యాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. కానీ ఈ కాలుష్యాన్ని నియంత్రించే విషయంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని పర్యావరణ వేత్తలు విమర్శి స్తున్నారు. నగరంలో ట్రాఫిక్ వ్యవస్థ తీవ్ర అస్తవ్యస్తంగా ఉంది. గతంలో ట్రాఫిక్ పోలీసులు నగర రహదారులపై విధులు నిర్వహించే వారు. కానీ నేడు ఆ పరిస్థితి అయితే లేదు. వారు సైతం చలానాలు రాసే పనిలో నిమగ్నమై పోయారు. దీంతో ట్రాఫిక్ నియంత్రించే విధులను వారు పూర్తిగా విస్మరించారని పర్యావరణ వేత్తలు మండిపడుతున్నారు. దీంతో వాయు, శబ్ద కాలుష్యం మహానగరంలో పెచ్చురిల్లుతోందని చెబుతున్నారు. మరోవైపు గతంలో నగరంలో భారీ వృక్షాలు రహదారుల కిరు వైపులా ఉండేవి. నేడు నగరంలో ఆ పరిస్థితి అయితే లేదని ప్రకృతి ప్రేమికులు ఆవేదన చెందుతున్నారు.ఇంకోవైపు దేశ రాజధాని న్యూఢిల్లీలో కాలుష్యం తీవ్ర స్థాయికి చేరింది. దీంతో సాక్షాత్తూ సుప్రీంకోర్టు సైతం స్వయంగా ఈ అంశంలో జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. అలాంటి వేళ.. హైదరాబాద్ మహానగరంలో సైతం న్యూఢిల్లీలోని వాతావరణ పరిస్థితులు నెలకొంటే భవిష్యత్తు పరిస్థితి ఎలా ఉంటుందని నగర జీవుల్లో ఓ విధమైన భయాందోళన వ్యక్తమవుతుంది.

# బాలికల హాస్టల్ ఏర్పాటు చేయండి

**వలసలకు నిలయమైన మంత్రాలయంలో**

**బాలికల విద్యను ప్రోత్సహించండి**

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు వినతి పత్రం**

**ఆర్ ఏ వి ఎఫ్**

మంత్రాలయం నీలగిరి వార్త (24 నవంబర్)





రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరులో బీసీ సంక్షేమ జౌళి శాఖ మంత్రి సవిత వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఖాజా కృష్ణ మాట్లాడుతూ కరువు వలసకు నిలయమైన మంత్రాలయం నియోజకవర్గం లో బాలి కల హాస్టల్ ఏర్పాటు చేయాలని వారు మంత్రి కోరారు నియో జకవర్గంలో ఒక్క మండలంలో కూడా బాలికల హాస్టల్ లేకపో వడంతో బాలికలు విద్యకు దూరం అవ్వడమే కాక నియోజక వర్గంలో బాలికల అక్షరాస్యత శాతం తగ్గిపోతుందని అలాగే నియోజకవర్గంలో మూఢ నమ్మకాలు విశ్వాసాలతో బాలికలకు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేసి విద్యకు దూరం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకునే నాధుడే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా నాయకులు అధికారులు స్పందించి వెంటనే నియోజకవర్గంలో బాలికల హాస్టల్ ఏర్పాటు చేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు హాస్టల్ ఏర్పాటు చేయాలని వారు మంత్రి కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశు వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే బీసీల అభివృద్ధి సాధ్యం

**- రాయలసీమకు ద్రోహం చేసిన మాజీ సీఎం జగన్**

**బీసీ సంక్షేమ ,చేనేత జౌళి శాఖ మంత్రి సవిత**

**- బడుగు బలహీన వర్గాలకు రాజకీయ వేదిక చేసింది టీడీపీ**

**- ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు చైర్మన్ కురువలకే :ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**

**- కురువలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎంపీలు పార్థసారథి, బస్తిపాటి నాగరాజు**

ఎమ్మిగనూరు నీలిగిరి వార్త (24 నవంబర్)





ఎమ్మిగనూరులో పట్టణంలో కురువలవనభోజనం కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీలు, కరువ కార్పొరేషన్, చైర్మన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. బీసీలు ఐక్యతతో ఉ ంటేనే అభివృద్ధి చెందుతారని, బీసీల సంక్షేమం కోసం తెలు గుదేశం పార్టీ పెద్దపీట వస్తుందని, రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చి అమలు చేయకుండా మాజీ సీఎం జగన్ రాయలసీమకు ద్రోహం చేశారని రాష్ట్ర బీసీ సంక్షేమ,చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు ఆదివారం స్థానిక వీవర్స్ కాలనీలో మదాసి కురువ సంఘం కురువ వన భోజన, కనక దాస 537వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కనక దాసకు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఎమ్మిగనూరులో చేనేత టెక్స్ టైల్ పార్కు ఏర్పాటుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అంగీకరించారని త్వరలో పను లు ప్రారంభం అవుతాయని స్పష్టం చేశారు. కురువలు ఆర్థికం గా బలంగా ఉన్నారు.కానీ రాజకీయంగా ఆర్థికంగా సామా జికంగా ఎదగాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ఒక రాజకీయ వేదిక ఏర్పాటు చేసింది దివంగత ఎన్టీఆర్ అని, ఎంపిటిసిలు, ఎమ్మెల్యేలు, ఎం పీలు, మంత్రులను చేసింది టీడీపీ అన్నారు. ఎమ్మిగనూరులో వాల్మీకి కమ్యూనిటీ సంక్షేమ భవన్ కు ఇచ్చాం, కురువలకు కూడా అనువైన స్థలం గుర్తించి కళ్యాణ మంటపంను నిర్మిస్తా మని, అలాగే ఎమ్మిగనూరులో కనకదాస విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ పదవి కురువ కులానికి ఇస్తున్నాను ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లానని త్వరలోనే పేరును ప్రకటిస్తామని తెలిపారు. ఎంపీ లు పార్థసారథి, బస్తీ పాటి నాగరాజు మాట్లాడుతూ బీసీలు రాజకీయ, ఆర్థిక, సామా జికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎమ్మిగనూరు లో కళ్యాణ మంటపం నిర్మాణానికి 50 లక్షలు నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు. ముందుగా ఎమ్మెల్యే, ఎంపీలతో కలిసి కురువ సం ఘం నాయకులు శివ సర్కిల్ నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు కురువ సంఘం నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా కాలభైరవ స్వామి రథోత్సవం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:





ఇసన్నపల్లి – రామారెడ్డిలోని శ్రీ కాలభైరవ స్వామి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం వేకువ జామున రథోత్సవ వేడుకలను కనుల పండువగా నిర్వహించారు. రథాన్ని సుందరంగా అలంకరించారు. స్వామి విగ్రహాన్ని రథంపై పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఓం ఓం భైరవ.. ఓం శ్రీ కాలభైరవ అంటూ భక్తులు రథాన్ని ముందుకు లాగారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో రథాన్ని ఊరే గించారు. వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పడమటిపల్లి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





దేవరకొండ నీలగిరి వార్త

పడమటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000 - 2001 ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేసి మెమోటోలు అందించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను తరగతి గదిలో చేసిన తప్పొప్పులను వేదికపై ఉపాధ్యాయుల ముందు సరదాగా మాట్లాడుతూ ఒకరిని ఒకరు కలుసుకొని ఆనందాలను పంచుకున్నారు. 23 సంవత్సరాలుగా పదవ తరగతి అనంతరం వివిధ ప్రాంతాలలో పెళ్లిళ్లు చేసుకొని స్థిరపడిన స్నేహితులు ఒక్కసారి పాఠశాలలో 60 మంది ఒకే చోట చేరి బాగోగులను అడిగి తెలుసుకుంటూ ఆత్మీయంగా గడిపారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులచే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు విద్యార్థుల ఉన్నత స్థితికి ఉపాధ్యాయులు ఎనలేని కృషి చేశారని నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులు పల్ల వెంకట్ రెడ్డి ,నల్లమోద నారాయణరెడ్డి, నాగవరం తిరుపతిరావు, ముదిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, గుండా కృష్ణమూర్తి, ఎస్. సుందర్ రాజ్ ,ఎం. సురేష్ బాబు మాట్లాడుతూ గదిలో పాఠాలు బోధించిన విద్యార్థులు ఎంతో ప్రయోజకులుగా ఎదిగి ఉన్నత స్థానంలో ఉండడం తమకెంతో గర్వకారణంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పడమటిపల్లి మనం మనబడి ఫౌండేషన్ విద్యార్థులు హాజరుకాగా పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు పడమటిపల్లి చదువుకున్న పాఠశాలను మౌలిక వసతుల కోసం తాము 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడానికి నిశ్చయించి అతి త్వరలో నగదును అందజేస్తామని పాఠశాలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మన్నెశివకుమార్ ,కే. చిరంజీవి, డిపి యాదయ్య ,పబ్బు శీను పి. సైదులు ,దేవా ,తిరుపతిరెడ్డి, విష్ణు పోలా ,జి .లలిత ,సరిత, రాణి, శ్రీలత ,కల్పన ,నేనావత్ రవి ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మండల పూజ





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాల యంలో ఆదివారం కార్తీకమాసం పురస్కరించుకొని హనుమాన్ స్వామి మాలధారణ గావించిన భక్తులచే మండల పూజా మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున స్వామివారికి అభిషేకాలు అర్చన నిర్వహించి హోమాన్ని నిర్వ హించారు అనంతరం హనుమాన్ దీక్ష స్వాములు ఆంజనేయస్వామికి అభిషేకాన్ని నిర్వహించారు. ఆద్యం తం దేవాలయంలో హనుమాన్ కీర్తనలతో మారుమోగింది. అత్యధి కంగా పాల్గొన్న హనుమాన్ దీక్ష స్వాములు స్వామివారిని దేవాలయ ప్రాంగణంలో ఊరేగించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, కిషోర్ శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో దేవాలయంలో ఆంజనేయ స్వామి దీక్షా స్వాములచే కార్తీక మాసంలో ఆంజనేయ స్వామి మండల పూజా నిర్వహిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు స్వామీలు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఇందిరాగాంధీ స్టేడియంలో 75 ఏళ్ల భారత రాజ్యాంగ ఉత్సవం

**రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**డిబిడిఎఫ్ జిల్లా కార్యదర్శ హనుమకొండ**

**దయాసాగర్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 24:

మెదక్ జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో 75 ఏళ్ల భారత రాజ్యాంగం ద్వారా బానిస బతుకులకు విముక్తి కలిగిన దని అటువంటి రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను తిప్పికొట్టాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. టిజిఓ నేత జెల్ల సుధాకర్, దళిత బహుజన ఫ్రంట్ డిబిఎఫ్ మెదక్ జిల్లా కమిటీల అధ్వర్యంలో మెదక్ ఇందిరాగాంధీ స్టేడియంలో 75 ఏళ్ళ భారత రాజ్యాంగ ఉత్సవం జరిగింది.ఈ ఉత్సవానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య హజరై మాట్లాడుతూ కుల వివక్ష,నేరాలకు భారత రాజ్యాంగం శిక్షలు వెస్తుందన్నారు.దేశానికి దక్షణ భా రత దేశంలో రెండవ రాజధాని వుండాలని బాబాసాహెబ్ ముం దు చూపుతో ప్రతిపాదన బాబాసాహెబ్ ముందు చూపు కు నిదర్శనమన్నారు. బోధించు,సమీకరించు పోరాడి బానిస సంకెళ్ళ నుండి విముక్తి పొందాలన్నారు.హైకోర్టు న్యాయవాది పొన్నం దేవరాజ్ గౌడ్,మాట్లాడుతు మను అధర్మ శాస్త్రం రాజ్యాంగంగా చెలమణి అయి బహు జనులను చదువుకు, ఉద్యోగాలకు,రాజకీయ అధికారం,సంపద లేకుండా చెసిం దన్నారు. తొటి మనిషిని మనిషిగా చూడ నిరాకరించిం దన్నారు. డాక్టర్ బిఅర్.అంబే ద్కర్ అందించి న భారత రాజ్యాంగం వల్ల విద్య, ఉద్యోగాలు,సంపద లు వచ్చాయా న్నారు. టిఎన్ జి ఓ సంఘం జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్, మాట్లాడుతూ భారత దేశ పౌరులకు నేటికి కుల,మత వివక్షలు కొన సాగుతున్నాయన్నారు.నిద్రలో వున్న బిసిలు మెల్కోని రాజకీయ అధికారాన్ని సాధించుకొవాలన్నారు.బ్రిటిష్ ప్రభుత్వం తర్వాత బిసిల కుల గణన జరపలేదన్నారు. ప్రస్తుతం జరుపు తున్న కులగణన ద్వారా మనమెంత మందిమొ జనాభా లెక్కలు బయటకు వస్తాయన్నారు. బిసిలకు విద్య,ఉద్యోగాలలో మాత్ర మే రిజర్వేషన్లు అమలవుతున్నాయని చట్ట సభలలో రిజర్వేషన్ లు లేవన్నారు.ఇడబ్లుఎస్ రిజర్వేషన్ పేరుతో అధిపత్య కులాలు ఎస్సీ,ఎస్టీ,బిసి ల ఉద్యోగాలను దొచుకుంటు న్నారన్నారు.ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించింద న్నారు.భారత రాజ్యాంగం వెలుగులో సమసమజా నిర్మాణానికి పునాదులు వెయాలన్నారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం సొదరభావం, సామాజిక,ఆర్థిక,రాజకీయ న్యా యన్ని భారత రాజ్యంగం అందించిందన్నారు.కోట్లాది మంది అణగారిన వర్గాల జివితాల్లో వెలుగులు నింపిన 75 ఏళ్ల భారత రాజ్యాంగ ఉత్సవాన్ని పండుగుల నిర్వహించా లన్నారు. రాజ్యాంగ దినొత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిం చాలని డిమాండ్ చేశారు.డాక్టర్ బి.అర్. అంబెద్కర్ కాంస్య విగ్రహ కమిటి అధ్యక్షులు గంగాధర్,బహుజన నాయకులు రాచకొండ వెంకన్న,గౌడ సంఘం నాయకులు బాల్ రాజ్ గౌడ్, తెలంగాణ సాంఘిక గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మా వతి, గిరిజన గురుకుల విద్యాలయం ఉపాధ్యాయ యరాలు అర్చన కులకర్ణ,డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్, జిల్లా కార్యదర్శి దయా సాగర్,వివిధ సంఘాల నేతలు అహ్మద్, బ్యాగరి వేణు, గరుగుల శ్రీనివాస్,న్యాయ వాది సిద్దిరాములు విశ్రాంత ఉపాధ్యాయులు రాధకిషన్, మానయ్య,కుంట బాల్ రాజు, నాగరాజు,నాంపల్లి,బొట్టు నర్సింగ్ రావు,నిజాంపేట మాజీ ఉప సర్పంచ్ బాబు,నాయక్ తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.అర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించారు. ఎస్టీ గురుకుల విద్యార్థినిలు సానియా,శ్రీ లత లు రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞ చెయించారు. ఎస్సీ గురుకుల విద్యార్థిని బార్గవి వార్తలు చదివారు. రాజ్యాంగంపై నిర్వహించిన వ్యాస,క్విజ్ పోటిల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.మెదక్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనానికి ఎకరం స్థలం కేటాయించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు జెల్ల సుధాకర్,గంగన్న,నరేందర్, బొందుగుల నాగరాజులు వినతి పత్రం సమర్పించారు. కళాకారుడు మధు అంబేద్కర్ ను స్మరిస్తూ పాటలు పాడారు.

# సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సమగ్ర ఇంటింటి కుటుంబ సరే పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి**

నీలగిరి వార్త: మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 24:





సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుం టుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార౦ండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్,ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గు రించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించు కోవాలని, వారిని అందుబా టులో ఉండమని కోరాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్దరీకరించుకోవాలని తెలిపారు.కొన్ని వసతి గృహాల్లో,రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయనిఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సం బంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలి పారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ సి.పి.ఓ.బద్రీ నాథ్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వర్చువల్ పద్ధతిలో వేములవాడ కోర్టులో ఈ సేవ కేంద్రం ప్రారంభం



**ప్రారంభించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి**

**పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

**సిరిసిల్ల వేములవాడ న్యాయమూర్తులు**

**వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం**

వేములవాడ , నీలగిరి వార్త:

వర్చువల్ పద్ధతిలో వేములవాడ కోర్ట్ కాంప్లెక్స్ నందు ఆదివారం ఈ సేవా కేంద్రాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి పామిడిగంటం నరసింహ ప్రారంభిం చారు. ఈ ప్రారంభ సమయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ జూనియర్ సివిల్ జడ్జ్ జ్యోతి ర్మయి వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ప్రధాన కార్యదర్శి రజనీకాంత్ ఏజిపి పుప్పాల భాను కృష్ణ పాల్గొన్నారు. ఈ సం దర్భంగా వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ ఈ సేవా కేంద్రం ద్వారా కేసు స్థితిగతులు తదుపరి విచారణ తేది సంబంధిత విచారణలు స్వీకరించడం. సర్టిఫైడ్ కాపీలకు సంబంధించిన ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ హార్డ్ కాపీ పటిషన్ల స్కానింగ్ ఈ- సంతకం. వీటిని సిఐఎస్ లోకి దాఖలు చేయడం మరియు ఫైలింగ్ నంబరును జనరేట్ చేయడం వంటి వాటితో పిటిషన్ల ఈ-ఫైలింగును సులభతరం చేయడం ఈ స్టాంప్ పేపర్ల కొనుగోలులో కక్షిదారులకు సహాయపడటం ఆధార్ ఆధారిత డిజిటల్ సంతకాన్ని పొందుటలో సహాయపడటం ఆండ్రాయిడ్ మరియు ఐపిఎస్ ఆధారిత చరవాణిలలో ఈ -కోర్ట్స్ అనువర్తనానికి సంబంధించిన ప్రకటనలు వెలువరించడం మరియు వాటిని డౌన్లోడ్ చేసుకోవడంలో సహాయపడటం ఏదేని న్యాయస్థానము యొక్క చిరునామా స్థానానికి సంబంధించిన విచారణలకు కాజీలిస్ట్ మరియు ఏదేని కేసు విచారణకు చేపట్టబడినదా లేదా అనే విచార ణలకు సమాధానమివ్వడం ట్రాఫిక్ చలాన్లు మరియు చిన్న నేరాలకు సంబంధించిన ఫైన్ చెల్లింపులను ఆన్లైన్లో కట్టుటకు వీలు కల్పించడం. ఈ-కోర్టు సేవల ద్వారా డిజిటల్ రూపంలో అందుబాటులో ఉన్న అన్ని ఇతర సేవల గురించిన సందేహాలను నివృత్తి చేయ డం వంటివి సులభతరంగా తెలుసుకోవచ్చని, కక్షిదా రులు న్యాయవాదులు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పొత్తూరి అనిల్ కుమార్ గుండా రవి కిషోర్ రావు బొడ్డు ప్రశాంత్ కుమార్ నర్సింగ రావు గొంటి శంకర్ గుజ్జ మనోహర్ జెట్టి శేఖర్ జంగం అంజయ్య అనిల్ మహిళా న్యాయవాదులు సుజాత అన్నపూర్ణ పాల్గొన్నారు..

# కానిస్టేబుల్ ఉద్యోగం నుండి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన కత్తి నాగరాజు మాదిగ

**సన్మానించిన కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి**



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 24

మునగాల: మండల పరిధిలోని విజయరాఘవపురం గ్రామానికి చెందిన కత్తి నాగరాజు ఇటీవల కాలంలో కానిస్టేబుల్ ఉద్యోగం నుండి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందినసందర్భంగా కోదాడ డివిజన్ మాదిగ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతిచే ఆత్మీయ సన్మానం పొందడంజరిగింది.ఈ కార్యక్రమంలో,మాదిగఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధానకార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ, సూర్యాపేట జిల్లాగ్రంథాలయ అధ్యక్షులు వంగవీటి రామారావు,డివిజన్ అధ్యక్షులు నంది గామ ఆనంద్,డివిజన్ ప్రధానకార్యదర్శి మాదాసు బాబు, రాష్ట్ర కోశాధికారి చింత జాన్ విల్సన్, జిల్లాప్రధానకార్యదర్శి వల్లపట్ల కృష్ణ, జిల్లాకార్యదర్శి డాక్టర్ నెమ్మది ఉపేందర్, రాష్ట్రనాయకులు ఏపూరి పర్వతాలు,పాతకోట్ల ప్రకాష్, ఎమ్మార్పీఎస్ %డ% ఎం.ఎస్.పి. కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎలమర్తి రాము మాదిగ, గంధం పాండు, ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శి కొత్త పల్లిఅంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, మరియు మాదిగ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కౌన్సిల్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కౌన్సిల్‌ని 24-11-2024 రోజున ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులుగా కడారి.రాములు అధ్యక్షులు గా కె.వి.అనసూయ, ఉపాధ్యక్షులుగా రేగుల అనిత గుమ్మడవెల్లి. మంజుల ప్రధాన కార్యదర్శి అజ్జ వేణు సహాయ కార్యదర్శి ఊసకోయల లక్ష్మి దాసరి.గీత కోశాధికారి సుంకనపెల్లి శాంత కార్యవర్గ సభ్యులు దాసరి. భాగ్య గాజుల.లింగం ప్రమీల తెలు సరోజ ఏల్లాసత్తవ్వ కౌన్సిల్ సభ్యులు లక్ష్మి కట్ల.విజయ కర్రె.పద్మ ఫోన్నెట్టి విమల కొట్టే.గంగవ్వ కొండ.ఈశ్వరి కర్రె. రాజేశ్వరి వేముల ప్రమీల తదితరులనుఎన్నుకోవడం జరిగింది.





## అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకుడు పిట్టల నాగరాజు



మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంత రావు స్ఫూర్తితో ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ బాబు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై, పేదవారికి తన తోచిన సహాయం చేయాలని మానవ దృక్పథంతో మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వినాయక్ నగర్ డివిజన్‌కు చెందిన పిట్టల నాగరాజు ఆదివారం రోజున మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తన యుడు పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజు నేను మౌలాలి సాయినాథ పురం చెందిన ఒక నిరుపేద కుటుంబానికి " హెక రెహబ్ హస్పిటల్ '. ఆస్పత్రిలో అనారోగ్యంతో బాధ పడుతున్న ఆజిబేగం బ్రైన్ ఆపరేషన్ నిమి త్తం, ఆమెకు 10,000 పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అంతే కాకుండా ఆమెకు కావలసిన మందులు, ఫ్రూట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పిఎన్ఆర్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండాపూర్ కాపు, మున్నూరు కాపు 4వ కార్తీక మాస వన భోజన మహొత్సవం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త.

కార్తీక మాసం సంధర్భంగా కొండాపూర్ డివిజన్ కుచెందిన కాపు, మున్నూరు కాపు సంఘముకు చెందిన సభ్యులు వారి కుటుంబ సభ్యుల తో కలిసి కార్తీక మాస వనబోజన మహొత్సవంను కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ 8వ బెటాలియన్ లోగల భిక్షపతి ఫంక్షన్ హాలులో నిర్వాహకులు 24వతేదిఆదివారంరోజున ఘనంగా గానిర్వహించారు.మహిళలు , పిల్లలకి సరదా, సరదా క్రీడలు, ఆటపాటల కార్యక్రమము తో విశేషంగా అలరించారు. అనంతరం వారికి బహుమతుల ను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులు గా కాపు నాయకులు, ప్రముఖ బిల్డర్, సంఘ సేవకులు మిర్యాల రాఘవరావు వారి తనయుడు ప్రీతంకుమార్ లు హాజరయ్యారు. వారిని సంఘం కార్యవర్గ సభ్యులు శాలువాలతో సత్కరించి పుష్ప గుచ్ఛం లను అందించారు. అనంతరం మిర్యాల రాఘవరావు కార్యక్రమంలో పాల్గొన్న కాపు, మున్నూరు సంఘ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రసిస్తమైన కార్తీక మాసం సందర్భంగా శివుని అనుగ్రహం అందరి పైన ఉండి వారి వారి రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ మున్నూరు కాపు వారు వ్యవసాయం ప్రధాన మైన వృత్తి చేసే వారని, మహిళా తల్లులు వారిపిల్లలకు మంచి విద్య ను అందించాలని ఒక్క విద్యతో ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుందని కాబట్టి విద్యకి తొలి ప్రాధాన్యత ఇవ్వాలి అని ఆయన అన్నారు. అలాగే సంఘం కి చెందిన కుటుంబ సభ్యులు సంఘటితంగా ఏర్పడి నేడు 4వ సంవత్సరం కాపు, మున్నూరు కాపు వన భోజన మహొత్సవం ను నిర్వహించడం సంతోషం గా ఉందని ఈ కార్యక్రమము దిగ్విజయంగా నడిపించిన సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆకుల లలిత మాజీ ఎమ్మెల్సీ, మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్ లతో పాటుగా కాపు,మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు కె.శివకుమార్, వెంకట రమణ చరణ్ నాయుడు, వసంత రావు, నాయుడు, ఎన్. వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పటేల్, చంద్ర మౌళి, ఎలెం వెంకటేశ్వర్లు, మహిళా ప్రతినిధులు విజయలక్ష్మి, మాధవి, వాణి, దేవిక,శ్రీదేవి, సిరి, జ్యోతి, చంద్ర కళ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస వనభోజనాలు



హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 24):

కార్తీక మాస వనభోజనాల కార్యక్రమాన్ని అదివారం బీఆర్ఎస్ హయత్ నగర్ డివిజన్ మహిళ అధ్యక్షురాలు శివగౌని అంజలి గౌడ్ తమ కుటంబ సభ్యులు, బంధుమిత్రుల తో కలిసి వనభోజనాలను జరుపుకున్నారు.



## సిబిఐ కాలనీ సంక్షేమ సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి





ఎల్బీనగర్ నీలగిరి వార్త (నవంబర్24):

బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సిబిఐ కాలనీ నూతన సంక్షేమ సంఘం భవన నిర్మాణాన్ని కాలనీ వాసులు తమ స్వంత నిధులతో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించుకున్న భవనాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ,డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి తో కలిసి అదివారం ప్రారంబించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు డ్రైనేజీ, మంచి నీటి, విధ్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ వాసులు అందరు ఐక్య మతంతో ఉండి సంక్షేమ భవనం నిర్మించుకోవడం చాలా సంతోషం గా ఉందన్నారు. కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మువ్వ సతీష్ చౌదరి, ఉపాధ్యక్షులు బి.పాణి రెడ్డి, జి.వెంకటేష్, కార్యదర్శి యమ్. శ్రీనివాస్ గౌడ్, కోశాదికారి. వై.మహేందర్ రెడ్డి, యమ్ .రాజా యాదవ్, కాలనీ నాయకులు ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాలు

### మాముళ్ళకు పరిమిత మైన టౌన్ ప్లానింగ్ విభాగం

### ఇష్ట రాజ్యంగా అక్రమ అంతస్తుల నిర్మాణాలు

### సర్కిళ్ళ లో చైన్ మైన్ల దే ఇష్ట రాజ్యం

### టౌన్ ప్లానింగ్ విభాగం వల్లె ప్రభుత్వ ఆదాయానికి గండి




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి . చందానగర్ జంట సర్కి ళ్ళలో ఆక్రమ నిర్మాణాలు పుట్ట గోడు గుల్లా వెలిస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగం చోద్యం చూస్తుంది. ముఖ్యంగా అయ్యప్ప సోసైటిలో ఇష్ట రాజ్యంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ' ప్లానింగ్ విభాగం వారు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నట్లు ఉందని స్థానికులు అనుకుంటున్నారు. అయ్యప్ప సొసైటి తాండా'. రోడ్ నెం 36లో ఒకే చోట వరుసగా మూడు అక్రమ నిర్మాణాలు వెలుస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగం పట్టించు కోవటం లేదు కొంత మంది బిల్డర్లు 150, 200 గజాల లోనే 7,8 అక్రమ అంతస్తుల నిర్మాణాలు కడుతు న్నారని ముఖ్యంగా బిల్డర్లకు చైన్ మైన్ల కు ఫ్లోర్ చొప్పున ఒప్పందం కుదుర్చుకొని అందరూ కమ్ముక్కై వాటాలు పంచు కుంటున్నారని ఇటు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్న పై అదికారులు కాని జోనల్ కమీషనర్ కాని పట్టనట్లు వ్యవ హారిస్తున్నట్లు అనుకుంటున్నారు. ఇక్కడఇలాంటి ఆక్రమ అంతస్తులు కోకొల్లలు ఇప్పటికైనా జోనల్ కమీషనర్ పట్టించుకొని బిల్డర్ల పై,కింది స్థాయి అధికారుల పై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## విశ్వనాథ్ గార్డెన్‌లో జరిగిన ఆర్య వైశ్య ఐక్య వేదికలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పి ఏ సి చైర్మన్ గాంధీ



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మియాపూర్ డివిజన్ పరిధిలోని విశ్వనాథ్ గార్డెన్స్ లో జరిగిన తెలంగాణ శ్రీ వాసవి ఆర్య వైశ్య ఐక్య వేదిక శేరిలింగంపల్లి శాఖ వారి ఆధ్వర్యంలో ఆర్య వైశ్య సంఘం కార్తీక మాస వన భోజన మహొత్సవం నిర్వహించారు కార్యక్రమంలో బీజేపీ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గజ్జల యోగనంద్ గుప్తా ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పి ఏ సి చైర్మన్ ఆరెక పూడి గాంధీ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన కార్తీక మాసం సందర్బంగా ఆర్య వైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్య వైశ్య సంఘం కార్తీక మాస వన భోజన మహొత్సవం కార్యక్రమంను నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, ఇది ఒక శుభపరిణామం అని,ఆర్య వైశ్య సంఘం సభ్యులు ఐక్యతగా ఉండాలి. ఆర్య వైశ్య సభ్యులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా ఆర్య వైశ్య కుటుంబ సభ్యులకు ఎల్లవేళల అందుబాటులోఉంటానని,తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయి అని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. కార్తీక మాస వన భోజనాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఒకే చోట చేరుకుంటామని, సమాచార మార్పిడి వీలుగా ఉంటుంది అని, అందరి యోగక్షేమాలు, చిరునామాలు తెలుసుకోవడానికి ఎంతగానో దోహదపడుతుంది అని, ఒక కుటుంబంగా కలిసి మెలిసి ఉంటామని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు : పసుమర్తి శ్రీనివాస్ రావు గుప్త , వర్కింగ్ ప్రెసిడెంట్ : పచ్చిపులు శ్రీనివాస్ రావు గుప్త,ప్రాధాన కార్యదర్శి : చిన్నం సత్యనారాయణ గుప్త ,కోశాధికారి : భవిరి చెట్టి కోటేశ్వర రావు గుప్త మరియు పబ్బ మల్లేష్ గుప్త ,గంప సత్యనారాయణ గుప్త, పిన్నల వేణు గుప్త ,దార శ్రీనివాస్ గుప్త,నటరాజ్ గుప్త , %ఖ% వెంకట మురళీ గుప్త ,ప్రవీణ్ గుప్త ,శశికాంత్ గుప్త ,సుమ . లక్ష్మి అన్నపూర్ణ, కుసుమ ,పావని ,.పిన్నల విజయ .సుప్రియ.మహిళలు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## బొటానికల్ గార్డెన్స్‌లో కార్తీకమాస వనభోజన సమారాధన



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శ్రీకాకుళం జిల్లాకు చెందిన కళింగ వైశ్య యువసేన కి చెందిన కార్యవర్గ సభ్యులు హైటెక్ సిటీ నగరంలోని బొటానికల్ గార్డెన్స్ లో కార్తీకమాస వన భోజన సమారాధన కార్యక్రమంను సకుటుంబ సపరివార సమేతంగా వచ్చి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు విద్యా రంగంలో ప్రతిభా, పాటవాలు ప్రదర్శించిన వారికి ప్రోత్సాహకంగా ఉండడానికి కావ్య ప్రతిభా పురస్కారం బహుమతులను అందజేసి వారిని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమము నిర్వహిస్తున్నాం అని నిర్వాహకులు కె.సోమేశ్వరరావు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ఈ కార్యక్రమము నిరాటంకంగా కళింగ వైశ్యుల ఐక్యత, పరస్పర సంబంధాలు కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో మా కార్యవర్గ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నామని వారు ఈ సందర్భంగా తెలిపారు. మహిళలు, పిల్లలు కూడా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొని బహుమతులను అందుకున్నారు. అనంతరం జబర్దస్త్ కామెడీ కార్యక్రమం ను నిర్వహించారు. ఆహ్లాదకరమైన బొటానికల్ గార్డెన్స్ లో ప్రకృతి అందాల నడుమ రుచికరమైన వంటకాలను అరగిస్తూ ఆనందంగా సాయంత్రం వరకు పార్కు లో సందడి చేశారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు బాలచందర్ రమేష్, జి. విజయ్ కుమార్, చంద్ర మౌళి, సంపత్ కుమార్, టి.ఆనందరావు, సునీల్, సాన చంద్రశేఖర్, పి. అశోక్ కుమార్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యాదవ సంఘ కార్తీకమాస వనభోజన మహొత్సవ కార్యక్రమం

### పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో కే.పి.హెచ్.బి గోకుల్ ప్లాట్స్ లో యాదవ సంఘం వారు కూకట్పల్లి గోవర్ధన గిరి వేణుగోపాల స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించిన కార్తీక మాస వనభోజన మహొత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరి లింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరం కార్తీకమాస వనభోజన కార్యక్రమం నిర్వహించు కోవడం చాల ఆనందకరమైన విషయం అని అన్నారు, యాదవ సోదరులు అందరూ కలిసి ఒక కమిటీ నీ ఏర్పాటు చేయాలని కోరారు, ఈ కమిటీ ఆర్థికంగా , సామాజికంగా వెనుకబడిన వారిని గుర్తించి వారి ఆరోగ్య పరమైన, విద్యాపరమైన , మాట సాయం అందించి మనం అందరినీ వృద్ధిలోకి తీసుకురావాలని సూచించారు, నావంతు సహాయ ,సహ కారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రామ చందర్ యాదవ్, కుమార్ యాదవ్, పురుషోత్తం యాదవ్, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, వీరు యాదవ్, శ్రీకాంత్ యాదవ్, మరియు యాదవ సంఘ నాయకులు, యాదవ సోదర,సోదరీమణులు పాల్గొన్నారు.

## సినీ హాస్య నటుడు ఆలీ అక్రమ కట్టడాలకు నోటీసులు జారి

### వెంటనే అక్రమ నిర్మాణంగా కడుతున్నటువంటి కన్స్ట్రక్షన్ నిలిపివేయాలి








నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

సినీ హాస్య నటుడు మహ్మద్ ఆలీ అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలకు అధికా రులు నోటీసులు ఇచ్చారు.వికారాబాద్ జిల్లా నవాబ్ పెట్ మండలం ఎక్ మామిడి గ్రామ పంచాయతీ రెవెన్యూ లో ఆలీ కి పట్ట భూమి ఉంది. ఏక్ మామిడి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 345 ఆలీ పేరిట భూమి రిజిస్టర్ అయ్యి ఉంది. దానిలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఏక్ మామిడి గ్రామ పంచాయతీ కార్యదర్శి శోభారాణి నోటీసులు అందజేశారు. ఆ నోటీసులో గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతి పొందకుండా నిర్మాణాలు చేపడుతున్నారని రాశారు. ఏమైనా నిర్మాణాలకు సంబంధించిన పత్రాలు ఉన్నాయా ? ఉంటే గ్రామ పంచాయతీలో ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. ఈ అక్రమ నిర్మాణాలకు ఈ నెల 05 న ఒక నోటీసు ఇవ్వగా, ఈ నెల 22న మరో నోటీసు అందజేశారు. ఆ ఫాం హౌస్‌లో పని చేసే వారికి నోటీసులు అందించామని ,మూడు రోజుల్లో సంబంధిత పత్రాలు అందజేయాలని,లేకుంటే పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు ఉంటాయని పంచాయతీ కార్యదర్శి శోభారాణి తెలిపారు.

**మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీని వివరణ కోరగా**

ఆయన మాట్లాడుతూ ఇంతకుముందు ఒకసారి సినీ హీరో ఆలీకి పర్మిషన్ తీసుకోవాలని చెప్పడం జరిగిందని ఆయన పేర్కొన్నారు నేను చెప్పితే కూడా ఆయన నా మాటను పట్టించుకోకుండా నేను చూసుకుంటాను లే అని సమాధానం చెప్పడంతో మళ్లీ అతనికి ఫోను చేయలేకపోయానని ఆయన పేర్కొన్నారు. ఎన్నిసార్లు ఫోన్ చేసిన కానీ మా ఫోన్ లిఫ్ట్ చేసి మాకు సమాధానం ఇవ్వకపోవడంతో మేము ఆయన నిర్మిస్తున్నటువంటి కన్స్ట్రక్షన్కు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.

## అకాడమీ ఐ గెస్ట్ ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్ కల్చరల్ ప్రోగ్రామ్స్

**ప్రథమబహుమతి గ్రహీతగా చిరంజీవి చకిలం శాన్వి**








బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త

వింజాపూర్ క్యాంపస్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిరంజీవి చకిలం శాన్వి తన ప్రతిభతో ప్రథమ బహుమతి గెల్చుకొంది. పిన్నవయసు నుండి గాయకురాలుగా విచిత్ర వేషధారణలో పాల్గొనడం అలవాటు చేసిన తాత చకిలం రంగారావు,నాయనమ్మ గాయత్రి మనుమరాలు బహుమతి పొందటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చదువులో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత పొందుతూనే సాంస్కృతిక కార్యక్రమాల్లో గతంలోనే ఎన్నో బహుమతులు అందుకున్న శాన్వి మున్ముందు కూడా మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు తల్లితండ్రులు చకిలం శ్రీవల్లి,రాఘవేందర్ రావు దంపతులు.

## పద్మశాలి కార్తీక వాస వన భోజన మహోత్సవముల పాల్గొన్న మంత్రి కొండ సురేఖ





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ ఉమ్మడి జిల్లా, పట్టణ పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఖిలా వరంగల్ ఉత్తరకోట మైదానంలో ఏర్పాటుచేసిన పద్మశాలీల కార్తీకమాస వనభోజన మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో పాటు గ్రేటర్ వరంగల్ నగర మేయర్, మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి ప్రభాకర్ తో పాటు 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ పాల్గొనీ శ్రీ భక్త మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని, వనభోజనాలను స్వీకరించినారు.

## వికాస తరంగిని కార్యకర్తలు సమావేశం

**భక్తుల్లో కళలను గుర్తించాలి శ్రీ భవాని ప్రసాద్ పిలుపు**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం స్థానిక హనంకొండ టీ టీ డీ కళ్యాణం మండపంలో ఏర్పాటు చేసిన వికాస తరంగిని ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బచ్చు. రాధాకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమ న్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళా శాసనాలతో 2025 జనవరి ను%శీ%డి వికాస తరంగిణి శాఖల నిర్వహణలో జరిగే మార్పుల గురించి తెలియచేయటానికి, సెంట్రల్ కమిటీ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ అథారిటీ శ్రీమాన్ కే భవానీ ప్రసాద్ సెంట్రల్ కమిటీ సెక్రటరీ శ్రీమాన్ భాస్కర్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణమండపం, హనుమకొండ నందు సమావేశము ఏర్పాటు ఘనంగా జరిగింది, ఈ సందర్భంగా శ్రీ భావాని ప్రసాద్%శ్రీ% మాట్లాడుతూ శ్రీరామా నుజుల వైభవాన్ని సమతా మూర్తి విశిష్టత, రానున్న రోజుల్లో కార్య కర్తలు ఒక ఆధ్యాత్మిక భావం కలిగి భక్తి ఉద్యమన్ని బలోపేతం చెయ్యాలని, సంస్కృతి, కళారాంగాన్ని అందులో కళాకార్లను గుర్తించి నూట ఎనిమిది దివ్యదేశాల్లో వేదికగా కళలు నిర్వహణ చెయ్యాలని, హారికథలు, సభలు సమావేశాలు నిర్వహణ చెయ్యాలని వేదికపై చెప్పారు శ్రీ భాస్కర్ మాట్లాడుతూ సభ్యత్వ నమోదు 200/- రుసు ము తొ మార్పులు వివరించి అట్టి నమోదు ఫార్మాట్ సభ్యులకు అం దజేశారు, ఆనంతరం శ్రీ రాధాకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి వరం గల్ జిల్లా కార్యకర్తలు కలిసికట్టుగా రాబోయే వేడుకలు ఘనంగా జరిగేట్టు సూచన చేశారు, కార్యక్రమంలో విటి నర్సంపేట శాఖ బాధ్యులు రంగనాధ స్వామి మాట్లాడుతూ కుగ్రామాల్లో భక్తి భావం కలిగే విధంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని మా నర్సంపేట నుండి 50 నుండి 100 సభ్యత్వ నమోదు మొదటి దశలో పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామని సభముకంగా చెప్పారు, ఆనంతరం వివిధ శాఖల వారు వారి వారి అభిప్రాయ ములు చెప్పి క్రియ శీలకంగా సేవల్లో ము%శీ%దుండాలని, ఆనం తరం దృశ్య మాలికలు మహిళలు అతిధులతో పాల్గొనినారు, తనూజ వందన సమర్పణ చేశారు, చివరగా సాపాటు కార్యక్రమం తొ కార్యక్రమం ముగిసింది.

## యువజన కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మోహిన్ జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జన్మదిన వేడుకలు హాజరైన కాంగ్రెస్ ,యువజన నాయకులు**

**కేకు కోసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ పీసీసీ కార్యదర్శి కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మోహిన్**

దేవరకొండ నీలగిరి వార్త





దేవరకొండ పట్టణంలోని 11వ వార్డుకు చెందిన సయ్యద్ దస్తగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమారుడు యువజన కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ మోహిన్ జన్మదినం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పిసిసి కార్యదర్శి కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ నాయకులు కలిసి కేకు కోసి స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సయ్యద్ మోహిన్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం వినలేని కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎప్పటికీ మర్చిపోలేదని మోహిన్ లాంటి కార్యకర్త కాంగ్రెస్ పార్టీకి ఎంతో అవసరమని తెలిపారు. సయ్యద్ మోహిన్ మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ముసిని అంజన్, మాజీ జెడ్పిటిసి మారుపాకల సురేష్ గౌడ్, చందంపేట మండల అధ్యక్షుడు భాగ్య నాయక్ ,మాజీ సర్పంచ్ బాల నారాయణ గౌడ్, సర్వయ్య, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ ఏకుల అంబేద్కర్, కాంగ్రెస్ నాయకులు శివ సాయి, సుభాష్, జావేద్, సోఫీ, చంద్రమౌళి, బాబూరామ్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి







సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార□ండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైనదని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తాయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధీకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్దరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, పాఠశాల్లలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి సారించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజన్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని, డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వికారాబాద్ జిల్లా కలెక్టర్ క్యాంప్‌కార్యాలయంనుండిజిల్లాకలెక్టర్‌ప్రతీక్ జైన్, పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పంపాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా వ్యవసాయ అధికారి అనురాధతో కలిసి గీసుగొండ మండలకేంద్రంలో పాకనాటి సురేష్ వ్యవసాయ క్షేత్రంలో కంబైన్డ్ హార్వెస్టర్ తో కోస్తున్న వరి పంటను పరిశీలించడం జరిగింది. హార్వెస్టర్ ద్వారానే రైతులు వరికోతలు చేస్తున్నందున హార్వెస్టర్ బ్లోయర్ స్పీడ్ 18-20 %ఖావీ% ఉండే విధంగా వాటి యజమానులు చూసుకుంటే తాలు, చెత్త పోయి కొనుగోలు కేంద్రాల వద్దకు నాణ్యమైన వడ్లు వస్తాయని తద్వార రైతులకు మంచి ధర ( రూ. 2830) వస్తుందన్నారు.రైతులు కొనుగోలు కేంద్రాలకు ఒకేసారి రాకుండా ఒక క్రమ పద్ధతి పాటిచాలని, పి పి సి నిర్వాహకులు ప్యాడీ క్లీనర్లతో శుభ్రపరిచిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించే విధంగా రైతులు, ఏఈఓలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.అనంతరం పి. ఎ.సి .ఎస్ గీసుగొండ వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాట్లను పరిశీలించారు.పత్తి తీస్తున్న రైతులతో మాట్లాడారు. తేమశాతం 8-12 ఉన్న ప్రత్తిని లూజ్‌గా మార్కెట్‌కు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు అనంతరం ప్రక్కనే ఉన్న బంతి, మునగ తోటలను కూడా పరిశీలించారు.

రైతులు కూరగాయల తోటలు పండిస్తే తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం పొందవచ్చు అన్నారు.దగ్గరలో నే వరంగల్ నగరం ఉన్నందున డిమాండ్ ను బట్టి కూరగాయల సాగు చేపట్టాలన్నారు.రైతులు ఎప్పుడూ ఒకే రకమైన పంటలు పండించడం కాకుండా విభిన్న పంటల సాగు చేస్తే నేల సారం బాగుపడటమే కాకుండా మంచి లాభాలు కూడా పొందవచ్చన్నారు. జిల్లా కలెక్టర్ వెంట, స్థానిక వ్యవసాయ అధికారి పి. హరి ప్రసాద్ బాబు , వ్యవసాయ విస్తరణ అధికారి ఏం.కావ్య, కో- ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ కె. ప్రదీప్, గీసుగొండ ఎస్.పి.ఓ సభ్యులు రైతులు ఉన్నారు.

## సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకూడదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ఆర్థిక మరియు ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశ్వర్లు తో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార□ండ్ రాజధాని నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొనడమైనది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధీకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్దరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని ఆయా పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి సారించిందని, అందుకు సంబంధిత జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో సేకరించిన సమాచారాన్ని ఎన్యుమారెటర్లు స్వయంగా డేటా ఎంట్రీ ఆపరెటర్ల వద్ద ఉండి స్వయంగా ఎంట్రీ చేయించాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా చేయించాలని ఏదైనా తేడా వచ్చినట్లు అయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గ్రామాలలో స్టిక్కరింగ్ వేసి సర్వేకు వచ్చిన సమయంలో ఏదేని కారణాలచే ఇంటి సర్వేకు రాలేదు అని భావించిన వారు ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీని సంప్రదించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష లో సీపీఓ గోవింద రాజన్,జడ్పీ సీఈవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహ ప్రవేశానికి హాజరైన మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామానికి చెందిన మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రెం లచ్చు పటేల్ నూతన గృహ ప్రవేశానికి హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట కోర్టులో ఈ సేవా కేంద్రం ప్రారంభం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా నర్సంపేట కోర్టులో ఆదివారం ఈ-సేవ కేంద్రం ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.నరసింహ రావు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే వీడియో లింకేజ్ ద్వారా ప్రారంభించడం జరిగింది. ఈ-సేవా కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ ,వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్ ,న్యాయమూర్తి కె.చండీశ్వరీ దేవి ,నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టపాక రవి,కార్యదర్శి సిలువరు కిరణ్ కుమార్,ఏ.జి.పి.లు కె సంజయ్ కుమార్,బి శివ,న్యాయవాదులు కొమ్ము రమేష్ యాదవ్,మోటురి రవి,నారగోని రమేష్, ఠాకూర్ సునీత,బోట్ల పవన్,నాగుల రమేష్,అశోక్, వీరేష్, స్రవంతి,దాస్యం రంగనాధ స్వామి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం మహిళా కారాగారాన్ని న్యాయమూర్తులు సందర్శించి అక్కడి మహిళా ఖైదీలతో చర్చించారు. ఖైదీల ఆరోగ్య, వ్యక్తిగత పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సలహాలు సూచనల కొరకు న్యాయ సేవాధికార సంస్థలను ఆశ్రయించాలని తెలిపారు.

# ఇల్లందు మాజీ ఎమ్మెల్యే కన్నుమూత



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 24: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య (70) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స పొందుతూ శ్వాస విడిచారు. హనుమంతలపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన అబ్బయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బూర్గంపాడు నుంచి 1983లో సిపిఐ తరపున తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తరువాత 1994లో ఇల్లందు నుంచి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం 2009లో టిడిపి తరపున పోటీ చేసి మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. మొత్తం మూడు పర్యాయాలు ప్రజలకు సేవలందించారు. అదేవిధంగా 1999, 2019లో ఇండిపెండెంట్ గా, 2014లో టిఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఊకె అబ్బయ్య మూర్తి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

# మీ సహకారంతోనే ఉన్నతస్థాయికి ఎదిగాను

## కుమ్మరుల వనమహోత్సవంలో మంత్రి పొంగులేటి



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 24: ప్రజలందరీ సహకరంతోనే తాను ఉన్నతస్థాయికి ఎదుగుతున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని బల్లేపల్లి మూడవ డివిజన్లోని మలీదు జగన్ వారి మామిడితోటలో శ్రీ మొల్లమాంబ కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనమహోరీత్సాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రజల ఆశీస్సులు, దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అన్ని వర్గాల లాగానే కుమ్మర కులస్తులు కూడా ఏకతాటిపై నిలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కుమ్మరుల న్యాయ పరమైన సమస్యలన్నింటినీ పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ రఘురాం రెడ్డి కూడా మంత్రి వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మొగిలిచర్ల సైదులు, దరిపల్లి చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు సిలువేరు జనార్ధన్, నాయకులు కోరంపల్లి శ్రీనివాస రావు, చలిగంటి బిక్షమయ్య, దరిపల్లి వీరబాబు, చలిగంటి శ్రీనివాసరావు, మల్లాల రాధాకృష్ణ, ఖమ్మంపాటి రమేష్, దునుకు వేలాద్రి, తిగుళ్ళ వెంకటరమణ, రాజు, సరవయ్య, మహేష్, చందు, హరీష్, శంకర్, వెంకటేశ్వర్లు, వీరబాబు, శ్రీకాంత్, శ్రీనివాసరావు, వెంకటరమణ, వెంకట నారాయణ, వెంకటేశ్వరరావు, బుచ్చి రాములు, చంటి, వెంకటేశ్వర్లు, వీరా శేఖర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి: డీఎస్పీ చంద్రభాను





ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 24: పోలీసు అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని ఇల్లందు డిఎస్పి చంద్రబాబు అన్నారు. ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు ఆదివారం స్థానిక అయిత ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో నిత్యం శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు సేవలందిస్తూ పోలీసులు విశ్రాంతి లేని జీవితాన్ని గడపాల్సి వస్తుందని అన్నారు. చాలా సందర్భాల్లో నిద్రాహారాలు మాని విధులు నిర్వహించాల్సి వస్తుందని దానివలన పోలీసు అధికారులు సిబ్బంది యొక్క ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి బాగా లేని సందర్భాల్లో కూడా తప్పనిసరిగా విధులు నిర్వహించాల్సి వస్తుందన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డివిజన్ లో పని చేసే పోలీస్ అధికారులకు సిబ్బందికి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కుటుంబాలకు వైద్య చికిత్సలు చేయడానికి ముందుకు వచ్చిన వైద్యం బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సిఐ సత్యనారాయణ, టేకులపల్లి సిఐ సురేష్, గుండాల సీఐ రవీందర్, ఎస్సైలు సతీష్, రాజమౌళి, శ్రీకాంత్, నాగుల మీరా, సూర్యలతో పాటు వైద్యులు హర్షవర్ధన్, రవి తేజశ్రీ, సాయి చరిష్మా, రామ్ నివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికి ఆహారం ముఖ్య భూమిక

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తీసుకునే ఆహారం ముఖ్య భూమిక పోషిస్తుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారద అన్నారు. పీఎం పోషన్ అభియాన్ లో భాగంగా జిల్లా విద్యాశాఖాధికారి అధ్వర్యంలో జిల్లా స్థాయిలో మధ్యాహ్న భోజన వంటవారికి "వంటల పోటీలు" ఆదివారం గీసుగొండ మండలంలోని వంచనగిరి కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలల్లో పౌష్టిక ఆహారం అందించేందుకు వంటవారు సరైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వంటచేసే వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు సరైన పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వంచనగిరి కస్తూర్బా గాంధీ పాఠశాలలో వంటగదిని, వంట సరుకులను పరిశీలించి తగు సూచనలు చేశారు. అదే విదంగా విద్యా ర్థులతో మాట్లాడుతూ పాఠశాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటె సంకోచించకుండా పై అధికారులకు తెలియ చేయాలన్నారు. జిల్లాలోని 13 మండలాల నుండి విచ్చేసిన వంటవారు వండిన వంటలను రుచి చూసి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేసారు. రుచికరంగా వంట చేసిన వారిలో మొదటి బహుమతి ఖానాపూర్ మండలానికి చెందిన సుశీలకు, రెండవ బహుమతి గీసుగొండ మండలానికి చెందిన రేణుకకు మూడవ బహుమతి నల్లబెల్లి మండలానికి చెందిన స్వప్నకు లభించింది. న్యాయ నిర్ణేతలుగా ప్రముఖ న్యూట్రిషనిస్ట్ %ణతీ%. శ్రీలత, ప్రధానోపాధ్యాయులు నర్సింహా చార్యులు వ్యవహరించినఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి మామిడి జ్ఞానేశ్వర్ అధ్యక్షత వహించగా, ఫుడ్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, కోఆర్డినేటర్ ఫ్లోరెన్స్, డిసిఈబి సెక్రటరీ కృష్ణమూర్తి, స్థానికి స్పెషల్ ఆఫీసర్ హిమబిందు నిరంజన్ రెడ్డి వివిధ మండలాల నుండి మండల విద్యాదికారులు పాల్గొనున్నారు. అనంతరం వంచనగిరి కస్తూర్బా బాలికల వసతి గృహాన్ని, సంగేమ్ లోని గిరిజన బాలుర వసతి గృహాన్ని, కస్తూర్బా బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు. వసతి గృహాల్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠ శాలల పరిసరాలను పరిశీలించారు పరిశుభ్రతను పాటిం చాలన్నారు. పిల్లల చదువుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తు న్నామన్నారు. చదువుతోనే , సమాజంలో గౌరవమని అన్నారు. ఆయా వసతి గృహాల్లో ఫిర్యాదుల పెట్టెలోని ఫిర్యా దులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులకు ఆదేశించారు.

# వైభవంగా పద్మశాలి కార్తీక మాస వనభోజనాలు





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త. వరంగల్ మహానగరంలోని ఖిలా వరంగల్ గ్రౌండ్ లో నేడు కార్తీక మాస వన భోజనాల కార్యక్రమం పద్మశాలీల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం మాట్లాడుతూగత ప్రభుత్వాలు కానీ, ప్రస్తుత ప్రభుత్వం కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత కులాల మీద రాజకీయాలు నడుస్తున్నటువంటి తీరు చూస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పద్మశాలిలకు రావలసినటువంటి సంక్షేమ ఫలాలు అందించడం లేదు.

ఈ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే అనే పేరు మీద సర్వే జరుపుతున్నందున మీరంతా సమగ్ర సర్వేకు సహకరించి మీ కుటుంబంలో ఉన్నటువంటి సభ్యుల పేర్లు నమోదు చేస్తూ తప్పని సరిగా (పద్మశాలీలు) అని విధిగా రాయాలని అన్నారు.

ఏ కులానికైనా జనాభా ప్రాతిపదికన సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న ఈ ప్రభుత్వాలు అత్యధిక జనాభా కలిగినటువంటి పద్మశాలీలు వెనుక పడటానికి కారణం మన జనాభాను మనం నిరూపించుకోకపోవడం. సమగ్ర సర్వేను ఉపయోగించుకొని తప్పనిసరిగా విధిగా (పద్మశాలి) అని రాయాలని కోరారు. కొన్ని కులాలు కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పరిమితంగా ఉన్నాయి. కానీ భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో ఉన్నటువంటి ఏకైక కులం పద్మశాలి కులం అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలి కులస్తులకు ఈ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగినటువంటి మాకు అత్యధిక సీట్లు కేటాయించాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మాకు రావలసిన సంక్షేమ పథకాలకు కూడా సింహ భాగం కేటాయించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఎప్పుడు లేని విధంగా ఈరోజు పద్మశాలీల సంఘటితాన్ని చూస్తే నాకు చాలా సంతోషంగా ఉంది. ఇదే స్ఫూర్తితో మునుముందుకు పోవాలని ఆశిస్తూ, ముఖ్యంగా అధిక సంఖ్యలో పాల్గొన్నటువంటి మహిళ తల్లులకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను ఈగ మల్లేశం శాలువా, మెమొంటో అందించి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ వడ్నాల నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటాల రాజు, అర్బన్ అధ్యక్షులు కుసుమ సతీష్, జిల్లా యూత్ అధ్యక్షులు బేతి అశోక్ బాబు, జిల్లా నాయకులు రామ బాబు రావు, మార్గం ఎల్లయ్య, డి.ఎన్. మూర్తి, చిప్ప వెంకటేశ్వర్లు, పాసికంటి రమేష్, పోతన వెంకటేశ్వర్లు, తుమ్మ రమేష్, సురేందర్, సూర్యనారాయణ, రాజు మరియు వివిధ హోదాలో ఉన్న పద్మశాలీలు, ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంస్కృతి, మన ఇతిహాసాలపై దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## నెల నెలా - వెన్నెల అభ్యుదయ సాంస్కృతిక కదంబ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్24: నెల– నెలా వెన్నెల లాంటి కార్యక్రమాల్లో యువతరాన్ని భాగస్వామ్యం చేసి సంస్కృతి, మన ఇతిహాసాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆదివారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం లో నిర్వహించిన నెల నెలా – వెన్నెల అభ్యుదయ సాంస్కృతిక కదంబ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొబైల్, టీవీలు వచ్చిన తర్వాత మన సంస్కృతి, మన ఇతిహాసాల పై దృష్టి తగ్గిపోతుందని గమనిస్తున్నామని, ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత మందిని భాగస్వామ్యం చేస్తూ నిర్వహించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఇతిహాసం తెలిసిన జనాభా అధికంగా ఉందని, దేశ ఇతి హాసాన్ని సంరక్షించే బాధ్యత కూడా మన పైన ఉంటుందని అన్నారు. నెల–నెలా వెన్నెల వంటి కార్యక్రమాలకు మనతో పాటు మన ఇంటిలోని యువతరాన్ని కూడా తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు. వరదల సమయంలో ఖమ్మం జిల్లాలో ప్రతి ఒక్కరూ ఇతరులకు సహాయం చేయాలనే దృక్పథంతో, మన ప్రజలను మనమే ఆదుకోవాలని పని చేశారని అన్నారు. ప్రజల నుంచి కొంత మేర కోపం ఎదురైనప్పటికీ ఓపికతో పని చేసి ప్రజలను ఆదుకునేందుకు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. నా ఖమ్మం కోసం నేను అనే కార్యక్రమాన్ని రూపొందించి ప్రతి వినాయక మండపం వద్ద వరద సహాయంపై ప్రచారం చేస్తే 2 రోజులలో ప్రజల నుంచి 25 లక్షలు వచ్చాయని తెలిపారు. ఖమ్మం లాంటి మంచి జిల్లాలో కలెక్టర్ గా పని చేయడానికి అవకాశం దొరికినందుకు తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అనంతరం కీర్తిశేషులు నాగబత్తిని మాలతి తృతీయ వర్ధంతి సందర్భంగా పేద మహిళలకు చీరలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. నాగబత్తిని మాలతి జీవిత సాఫల్య పురస్కారాన్ని డా. వనం కృష్ణవేణికి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగబత్తిని రవి, నాగబత్తిని రాజాచైతన్య, మోటమర్రి జగన్మోహన్ రావు, అన్నా బత్తుల సుబ్రహ్మణ్య కుమార్, వేల్పుల విజేత, డా. వనం సమ్మయ్య, కోన జనార్ధన్ రావు, మోత్కూరి గోపాలరావు, నాగబత్తిని భాస్కరరావు, కట్టా కృష్ణార్జునరావు, ఈశ్వరప్రగడ రంగనాథ్, కళాభిమానులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 24: నేడు మధిర పట్టణములో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నేడు మధిర పట్టణం మునిసిపల్ రోడ్ లోని వర్తక సంఘ భవనంలో జయ జయహే ప్రజా పాలన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. ఆలేఖ్య పుంజాలా చే సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం 6 గంటల నుండి నిర్వహించనున్నట్లు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజధాని లో ఒక దగ్గరికి చేరిన కేశ్వాపురం గ్రామస్తులు



ఖమ్మం ( కూసుమంచి), నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 24: కూసుమంచి మండలం కేశవపురం గ్రామంకు చెందిన గ్రామస్తులంతా ఆదివారం ఒక దగ్గరికి చేరి తమ కుటుంబం, తమ గ్రామంకు సంబందించిన అనేక అనుభవాలను పంచుకున్నారు. కేశ్వాపురం లో పుట్టినప్పటికీ హైదరాబాద్ లో నివస్తున్న సుమారు 75 కుటుంబాలు ఒక చోటికి చేరటం విశేషం. హైదరాబాద్ లో వివిధ రంగాలలో ఉన్నతులుగా వారు అందరూ హైదరాబాద్ లోని ఆదిబట్ల సమీపంలో ఒక చోట చేరి భవిష్యత్తులో సమాజానికి, తమ గ్రామ అభివృద్ధికి ఏమి చేయాలి అనే దానిపై చర్చించారు. భవిష్యత్ లో కూడా ఇలాగే అందరం కలిసి వుండాలని నిర్ణయించుకున్నారు.

# ఎల్లప్పుడూ.. అందుబాటులో ఉంటాం

## రెడ్డి సంఘం వన సమారాధనలో రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 24: ప్రజలందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. మధిర తునికపాడు వద్ద మామిడి తోటలో ఆదివారం నిర్వహించిన రెడ్డి సంఘం వారి వనభోజనాలకు వీరు హాజరై.. సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వన సమారాధనలతో అందరిలో ఐక్యత పెరుగుతుందని, ఆరోగ్యకర వాతావరణ%శీ% నెలకొంటుందని అన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా.. కాంగ్రెస్ పాలన సాగుతోందని.. అందరికీ అండగా ఉంటామని అభయమిచ్చారు.

డాక్టర్ కోటా రాంబాబు నివాసానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మధిర లోని కాంగ్రెస్ జిల్లా నేత డాక్టర్ కోటా రాంబాబు నివాసానికి వెళ్లారు. అక్కడ తేనీటి విందు స్వీకరించి.. కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, రెడ్డి సంఘం బాధ్యులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, శీలం వెంకటరెడ్డి, బ్రహ్మారెడ్డి, నాగిరెడ్డి, నాయకులు అనంతరెడ్డి, ఉమ్మినేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థలు పిల్లలకు క్రీడాకారులకు అధిక ప్రాధాన్యం

ఇల్లందు నీలగిరి వార్తా ప్రతినిధి నవంబర్ 24: సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా లో క్రీడలకు, క్రీడాకారులకు యాజమాన్యం అధిక ప్రాధాన్యమిస్తుందని ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ అన్నారు. 2024–25 వార్షిక సంవత్సరంలో నిర్వహించినటువంటి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ వార్షికోత్సవం ఘనంగా 24 ఏరియా లోని వై.సి.ఓ.ఎ క్లబ్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జి.యం. మాట్లాడుతూ.. 24 ఏరియాలోని రన్స్, గోల్స్ స్టేడియం నందు క్రీడాకారులకు అన్ని ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని, క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్య%శీ% పెరుగుతుందని, ప్రస్తుతం ఉన్నటువంటి కాలానికి అనుగుణంగా ప్రతి ఉద్యోగి తనకు వెసులుబాటు ఉన్న సమయంలో కచ్చితంగా రోజుకు 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని అన్నారు. అదేవిధంగా సంక్షేమంలో భాగంగా స్థానిక 24 ఏరియా, జెకె కాలనీ గ్రౌండ్ నందు వాకింగ్ ట్రాక్ లను, సెంట్రల్ లైటింగ్, ఓపెన్ జిమ్ లు, పార్క్ లు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, ఇటు ఉత్పత్తిలోనే ఉద్యోగుల సంక్షేమంలో కూడా సింగరేణి సంస్థ ఎప్పుడూ ముందంజలో ఉంటుందని, కార్మికుల సంక్షేమంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే సింగరేణి సంస్థ మహిళా ఉద్యోగులకు కూడా క్రీడలలో అధిక



ప్రాధాన్యత ఇస్తుందని వారు విధులలోనే కాకుండా క్రీడలలో ప్రతిభ చాటారని వారికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. తదుపరి వివిధ క్రీడల్లో గెలుపొందిన ఉద్యోగులకు అభినందనలు తెలిపి, బహుమతులు ప్రధానం చేశారు. తదుపరి ఇల్లందు ఏరియా క్రీడాకారులు ఏరియా జియంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం బొల్లం వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షులు శివ ప్రసాద్, డిజియం (పర్సనల్) జీవి మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కే.సాయి స్వరూప్, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బాయ్యకు ఘన నివాళి అర్పించిన టిడిపి

ఇల్లందు, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 24: ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య అనారోగ్యంతో మృతిచెందగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ముద్రగడ వంశీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రెండు పర్యాయాలు ఇల్లందు నియోజకవర్గం నుండి శాసన సభ్యునిగా పోటీ చేసే అవకాశం కల్పించిందని 2009లో టిడిపి నుంచి ఎమ్మెల్యేగా గెలిచారని అన్నారు. ఓకే అబ్బయ్య గిరిజన ప్రాంతంలో అనేక పోరాటాలు చేశారని కార్మిక నాయకుడిగా సర్పంచ్ గా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎనలేని సేవలు అందించారని అన్నారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండే మనస్తత్వం కలిగినవాడని ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు. సంతాపం తెలిపిన వారిలో టిడిపి నాయకులు పాలముల బాలకృష్ణ, కారు నరసన్న, చాందావత్ రమేష్ బాబు, శ్యామ్ తివారి, చిలుముల బాబు, ఉప్పునూతల రాజేందర్, మట్టల రత్నాకర్, దాసరి గోపాలకృష్ణ, హైమద్, లింగయ్య, శ్రీహరి, ప్రణయ్, నవీన్ తదితరులు ఉన్నారు.



